www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 26, అక్టోబర్ 2025 పేజీలు: 04



# అకాల వర్షంతో అన్నదాతలు వ్యధలు

- చేతికి వచ్చిన పంట నేలకు వరగడంతో రైతు విలవిల
- కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం మొలకెత్తడంతో లబోదిబో అంటున్న రైతన్న

మాడుగులపల్లి, అక్టోబర్25-(ఫోకస్ న్యూస్):

ఆరుగాలం పండించిన పంట అకాల వర్షానికి నేలకు ఒరగడంతో రైతన్నలు విలవిలలాడుతున్నారు.అలాగే పంట పొలంలోని ధాన్యాన్ని కోసుకొని ప్రభుత్వ కొనుగోలు సెంటర్లైనటువంటి ఐకెపిలలో పోయడంతో ఇదే తరుణంలో గత రెండు రోజుల నుండి వాయుగుండ ప్రభావంతో అకాల వర్షాలు కురవడంతో కొనుగోలు కేంద్రాలలో పోసినటువంటి దాన్యం కొంతమేర తడిసి ముద్దయి మొలకెత్తడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఇటు చూస్తే ధాన్యం ఆరబెట్టి మ్యాచర్ వస్తే కానీ ఐకెపి సెంటర్లలో కొనే పరిస్థితి లేదని. అటు చూస్తే మిల్లులకు తీసుకుపోతే అక్కడ(అర కొరగ) అడుగుతారని రైతుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవిడిలా తయారైందని అన్నదాత ఆవేదన వ్యక్తం మిగతా 2లో..

## తెల్లవారితే కోతుల కిచకిచ.. కుక్కల బౌ..బౌ..

- కోతుల, కుక్కల బెడద నుండి రక్షణ కావాలంటున్న మండల ప్రజలు

వివరాలు 02లో..








ఫోకస్ న్యూస్ ఎఫెక్ట్




# ఫోకస్ న్యూస్ కథనానికి తక్షణ స్పందన

## అంగన్‌వాడీ పరిసరాల పరిశుభ్రత, కరెంట్ సమస్య పరిష్కారానికి విజ్ఞప్తి

- నిరుపయోగంగా ఉన్న బోరింగ్ బావిని, పరిసరాలను శుభ్రం చేసిన రాయపర్తి పంచాయతీ సిబ్బంది
- అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు

(ఫోకస్ న్యూస్ ప్రతినిధి/మచ్చ శ్రావణ్ రాయపర్తి)-అక్టోబర్ 25:

ఫోకస్ న్యూస్ కథనానికి రాయపర్తి గ్రామ పంచాయతీ సిబ్బంది సానుకూలంగా స్పందించారు అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలను శుభ్రం చేసి, మురికికూపంగా మారిన నిరుపయోగంగా ఉన్న బోరింగ్ బావిని పరిశుభ్రం చేశారు. గతంలో ఫోకస్ న్యూస్ ప్రచురించిన కథనంలో అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి, బోరింగ్ బావి నిరుపయోగంగా ఉండి అపరిశుభ్రత రాజ్యమేలుతుందని పేర్కొనడం జరిగింది దీనిపై స్పందించిన గ్రామ పంచాయతీ సిబ్బంది తక్షణమే ఆప్రాంతాన్ని శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించారు. మిగతా 2లో..

23FOCUS TAB1.qxpF_tab_single_page.qxd 10/26/2025 12:33 PM Page 1









# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం

- నవీన్ యాదవ్ విజయంపై పార్టీ నేతల విశ్వాసం
- స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నేతల భాగస్వామ్యం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, ఒరుగంటి సైదులు అక్టోబర్ 25**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఉత్సాహంగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్‌రెడ్డి, మంత్రులు వెంకటస్వామి, ఎమ్మెల్యే శంకర్ కలిసి యూసుఫ్ గూడా, ఎర్రగడ్డ ప్రాంతాల్లో ప్రజలను కలుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార సమయంలో నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అభివృద్ధి, బహుళ సంక్షేమ కార్యక్రమాల అమలు, శాసనాభివృద్ధి, పౌర సేవల రంగంలో మరింత సమగ్ర మార్పులు తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే విశ్వసనీయమని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచినట్టయితే, జూబ్లీహిల్స్ అభివృద్ధి దిశగా నడిచే అవకాశం మరింత బలపడుతుందన్నారు. ప్రజల సంక్షేమం, ప్రజా సేవలలో గణనీయమైన మార్పులు వెంటనే కనిపిస్తాయన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జనహితం కోసం పనిచేసే నాయకుడే నవీన్ యాదవ్. ఆయన విజయం ప్రజల విజయం. ప్రతి ఇంటికి చేరి, సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడంలో ఆయన పూర్తి కృషి చేస్తారని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కేంద్రమైన ఈ యాత్రలో ప్రతి వ్యక్తి భాగస్వామి కావాలన్నారు. ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నేతలు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని నినాదాలు, ఉత్సాహకరమైన వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం తమ పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

# అకాల వర్షంతో అన్నదాత వ్యదలు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. తరచు వర్షాలు కురుస్తుండడంతో పలు కొనుగోలు కేంద్రాలలో కాంటాలే మొదలు పెట్టలేదనే విషయం తెలియ వస్తుంది. దీనిపై మాడుగులపల్లి మండల కేంద్రంలో శనివారం నార్కట్ పల్లి'అద్దంకి రహదారిపై ధర్నా నిర్వహించడం కూడా జరిగింది. ఏది ఏమైనా కానీ అకాల వర్షానికి తడిసినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేసేలా అధికారులు చూడాలని పలువురు రైతులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



**తరచూ వర్షాలు రావడంతో వడ్ల రాశులలోని అడుగుభాగంలో చాలావరకు మొలకెత్తాయి**
**- లోడంగి సైదులు మాడుగులపల్లి**



# తెల్లవారితే కోతుల కిచకిచ.. కుక్కల బౌ..బౌ..

**వేములపల్లి, అక్టోబర్ 25-(ఫోకస్ న్యూస్):**

మండల పరిధిలోని గ్రామాలలో తెల్లారింది మొదలుకొని రాత్రి అయ్యేవరకు వీది కుక్కల మరియు కోతుల బెడదతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మారుతున్న కాలానుగుణంగ అభివృద్ధి పేరుతో విపరీతంగ అడవుల నరికివేతతో కోతులకు ఆహార బెడద ఎక్కువ అవడంతో ఎక్కడో అడవులలో ఉండవలసిన కోతులు ఊరిలోని జనావాసాలలో తిరుగుతూ గ్రామాలలోని నివాసాలపై దాడులు చేస్తూ ఇండ్లలో జొరబడి ఇంటిలోని వండుకున్నటువంటి వంటలు, తిను బండారాలు చిందరవందర చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా స్థానికంగా ఉండే కిరాణా షాపులపై దాడి చేసి సామానును ఎత్తుకు వెళుతున్నాయని షాప్ యజమానులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పలు గ్రామాలలో ప్రజలు చెబుతూ కోతుల భయంతో తలుపులు వేసుకుని మరి ఇండ్లలో ఉంటునామని అంటున్నారు. అంతేకాకుండ ఒకానొక టైంలో మనుషులపై దాడులు కూడా చేస్తు గాయపరుస్తన్నాయని భయాందోళనలకు గురైతున్నారు. ఇక కుక్కల విషయానికి వస్తే కుక్కలను చంపవద్దు అని కోర్టు ఇచ్చినటువంటి ఆదేశాలనుసారం అధికారులు వాటి విషయం వదిలేయడంతో గ్రామాలలో విపరీతమైన కుక్కల బెడద కూడా కొట్టొచ్చినట్టు కొడుతుంది. చిన్నలు పెద్దలు వీధులలో నడవాలంటే ఏవైపు నుండి ఏకుక్క వచ్చి కరుస్తుందో అన్న భయంతో గజగజ వణికి వనికి పోతున్నామని గ్రామాలలోని ప్రజలు అంటున్నారు. ఈ సమస్యపై ప్రజలు మాట్లాడుతూ స్థానికంగా ఉండే అధికారులు,నాయకులు కుక్కల మరియు కోతుల బెడదపై స్పందించి వాటిని గ్రామాల నుండి తరిమే కార్యక్రమాన్ని తీసుకోవాలని కోరుతున్నాను.

# ఫోకస్ న్యూస్ కథనానికి స్పందన

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఆ ప్రాంతం కాస్త పరిశుభ్రంగా మారింది. అయితే, అంగన్‌వాడీ కేంద్రంలో కరెంట్ సదుపాయం లేకపోవడంతో సిబ్బంది, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఫోకస్ న్యూస్ కథనంలో ఈ సమస్యను కూడా ప్రస్తావించడం జరిగింది. ముఖ్యంగా వేసవి కాలంలో మరియు వర్షాకాలంలో గాలి వెలుతురు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి పరిసరాల శుభ్రత పట్ల స్పందించిన గ్రామ పంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతూనే, అంగన్‌వాడీ కేంద్రంలో నెలకొన్న కరెంట్ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని స్థానికులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ సదుపాయం కల్పిస్తే కేంద్రంలో పిల్లలు మరింత మెరుగైన వాతావరణంలో విద్యను, పోషణను పొందగలుగుతారని వారు కోరారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి : కట్ట మల్లేష్ గౌడ్





**వేములపల్లి అక్టోబర్ 25( ఫోకస్ న్యూస్)**
మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో కురిసినటువంటి అకాల వర్షాలకు చాలావరకు రైతులు పంట నష్టపోయారని అన్నారు.రేయి ఎనక పగలనక కాయ కష్టం చేసి పండించిన పంట ఒకేసారి నేలకు ఒరిగి ఖరాబవడంతో రైతులు గుండెలు అవిసేలా రోదించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉదాహరణకు సెట్టిపాలెం గ్రామానికి చెందిన కట్కూరు వేణు 9ఎకరాల వ్యవసాయ భూమిని ఒక రైతు దగ్గర కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేయగ పంట పది రోజులలో చేతికి వస్తుందనంగ అకాల వర్షంతో నేలకు ఒరిగి వరి గింజలు మొలకెత్తడంతో అతనికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపంగా సైదులు, పెదమాం వీరస్వామి, వేణు,(శీధర్, బోయ సైదులు,రాములు,వెంకన్న, నాగయ్య, అశోక్ రెడ్డి, సైదిరెడ్డి, రవి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## తొర్రూరు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

**నేటి ఫోకస్ న్యూస్ (తొర్రూర్) అక్టోబర్ 25:**



మహబూబాబాద్ జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.పురుషోత్తం..తొర్రూరు %పీూణూ% కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు,ఎంపీఓ పూర్ణచందర్, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మరియు కార్యాలయ సిబ్బంది కిరణ్ ,వినయ్ కుమార్ ఈజీఏ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్ సర్వ సభ సమావేశములో వైస్ చైర్మన్ కంది కృష్ణ



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి. : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. 25**
సదాశివపేట వ్యవసాయ మార్కెట్ సర్వసభ సమావేశం వైస్ చైర్మన్ కంది కృష్ణ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో జూలై ఆగస్టు సెప్టెంబర్ మాసంలోని ఆదాయ వ్యయం ల గురించి మార్కెట్ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది అలాగే వ్యవసాయ మార్కెట్ తరుపున ఇలాంటి కార్యక్రమాలు అయినా నిర్వహించడానికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు ఈ సమావేశంలో మండలంలోని ఉచిత పశు వైద్యశిబిరం ల గురించి , సిసిఐ పత్తి కొనుగోలు ప్రారంభం గురించి, చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు శివకుమార్ మధుకర్ రెడ్డి, నరేందర్ గౌడ్ , చవాన్ సోమ్లా, కొత్త లక్ష్మణ్ కుమార్, కొమ్ము రమేష్ ,యూసుఫ్ ,కళావతి, మార్కెట్ కమిటీ కార్యదర్శి పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ప్రజాబాట ఏ ఈ మధుసూదన్ రెడ్డి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. 25**
సదాశివపేట పట్టణంలోని 8వ వార్డులోని హనుమాన్ నగర్, శక్తి నగర్ లో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.
విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ప్రక్కల పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఏ ఈ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వారానికి మూడు రోజులు ప్రతివీధిని విద్యుత్ అధికారులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రతి మంగళ గురు శనివారాలలో ప్రజా బాట కార్యక్రమం



ఉంటుందన్నారు. సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను మొదటగా పర్యటించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యను తొలగించి ప్రజలకు ఇబ్బంది కాకుండా చేస్తామన్నారు. ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్, హరీష్, దావూద్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళా నిర్వహించడం గొప్ప శుభపరిణామం : బిఎల్ఆర్

**మిర్యాలగూడ అక్టోబర్ 25( ఫోకస్ న్యూస్)**
రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో శనివారం నిర్వహించిన జాబ్ మేలలో మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దాదాపు 250 కంపెనీలతో మొట్టమొదటి సారి ఇలాంటి గొప్ప మెగా జాబ్ మేళాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.నిరుద్యోగ యువత అందరూ ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకోని జాబ్ వచ్చిన విద్యార్థులు భవిష్యత్తులో ఒక స్థాయికి రావాలని కోరారు.జాబ్ మేలాలో ఎంపికైన పలువురుకి నియామక పత్రాలు అందజేశారు.అలాగే ఈ కార్యక్రమం రెండు రోజులు నిర్వహించనున్నట్లు తెలియజేసారు..

## మెగా జాబ్ మేళా.. భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిది సూర్యాపేట జిల్లా:**
హుజూర్ నగర్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు అద్భుతమైన స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం పటిష్ఠమైన ఏర్పాట్లు చేసింది. ఈ జాబ్ మేళా ద్వారా యువతకు కొలువులు లభిస్తాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎన్నడూ జరగని విధంగా అతి భారీ మెగా జాబ్ మేళా నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ జాబ్ మేళాను నిర్వహించామన్నారు. అనుకున్న దాని కంటే ఎక్కువ స్పందన వచ్చిందని.. రేపు కూడా జాబ్ మేళా ఉంటుందని ఎవరూ అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.

**ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేసిన మంత్రి :** హుజూర్ నగర్ మెగా జాబ్ మేళాలో ఇప్పటి వరకు 250 మంది నిరుద్యోగులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు మంత్రి ఉత్తమ్ స్వయంగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ, యువతీయువకులకు ఉపాధి కల్పించడంలో ముందడుగుగా నిలిచిందని మంత్రి చెప్పారు. ఈ జాబ్ మేళా రేపు కూడా కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

ఉపాధి కల్పనే లక్ష్యంగా జాబ్ మేళా: కలెక్టర్
గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో జరిగిన జాబ్ మేళాలో ఆయన మాట్లాడారు. ఈ జాబ్ మేళాలో సుమారుగా 250కి పైగా కంపెనీలు పాల్గొన్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొన్న వారికి ఆదివారం కూడా ఇంటర్వ్యూలతో పాటు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తామన్నారు.

**రేపటి జాబ్ మేళ వాయిదా...** రేపటి జరగబోయే జాబ్ మేళ ను వాయిదా వేసినట్లు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జాబ్ మేళాలో ఐటీ, ఎడ్యు టెక్నాలజీలో 827, మొబైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ 391, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నికల్ రంగంలో 610, బ్యాంకింగ్ ఫైనాన్స్, ఇన్సూరెన్స్లో 713, ఫార్మా హెల్త్ కేర్ లో 210, ఆటోమొబైల్స్లో 102, లాజిస్టిక్స్లో 188 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. కంపెనీలు వేరే చోట మేళా నిర్వహించవలసి ఉన్నందున ఆదివారం నాటి జాబ్ మేళాను వాయిదా వేసినట్లు వెల్లడించారు.



# అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన సేవలు అందించాలి

**పిల్లల హాజరు, పోషకాహారం, ప్రీస్కూల్ విద్యపై ప్రత్యేక దృష్టి**

**కేంద్రాలు పరిశుభ్రంగా, ఆన్‌లైన్ హాజరు సమీక్షతో సక్రమంగా నిర్వహించాలి**

**ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కె. కమలాదేవి**

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 25



తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు మండలాల్లో అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచి, చిన్నారులు, గర్భిణీ మహిళలు, బాలింతలకు నాణ్యమైన సేవలు అందించాల్సిన అవసరాన్ని తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కె. కమలాదేవి శనివారం పేర్కొన్నారు. వందేమాతరం ఫౌండేషన్‌లో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఈ విషయాలపై దృష్టి సారించారు. సిడిపిఓ కమలాదేవి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల్లో ఎడ్యుకేషన్, హెల్త్, శానిటేషన్ అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్ హాజరు వివరాలను సకాలంలో పరిశీలించడం, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలను తెరిచి ఉంచడం వంటి చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పిల్లలు, గర్భిణీ, బాలింతలకు అందించే పోషకాహార కార్యక్రమాలను సమయానికి, సరైన మోతాదులో అందించాలని, ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలను టైం టేబుల్ ప్రకారం పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. అలాగే, పిల్లల ఆకలి పరీక్షలను మూడు రోజుల లోపు పూర్తి చేసి, మెడికల్ అసెస్మెంట్‌కు పంపాలని, అందే ఆహారం సరైనదిగా, తగిన విధంగా ఉండేలా చూడాలని సూచించారు.

సిడిపిఓ కమలాదేవి, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పథకాల పర్యవేక్షణను కచ్చితంగా నిర్వహించి, అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, కోడిగుడ్లు, బాలామృతం, బియ్యం, ఇతర ఆహార పదార్థాలు సమయానికి అందించేందుకు టీచర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పర్మిషన్ లేకుండా గైర్హాజరు కాని టీచర్లు, దుర్వినియోగాలు జరగకుండా నియంత్రించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓలు విజయలక్ష్మి, బి. సంకీర్తన, సూపర్వైజర్లు శ్రీదేవి, గౌస్య, సునీత, శోభ, నాగమణి, అలాగే అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తామని ఆర్డీఓ హామీ

**సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 25



అర్హులైన వారికి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలో పంపిణీ చేస్తామని తొరూరు రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ గణేష్ హామీ ఇవ్వడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఖాళీ చేసి... డబుల్ బెడ్ రూమ్ ల స్థలంలోనే నేటి నుండి నిరసనను తెలియజేయడం జరుగుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇల లేని నిరుపేదలకు పంచాలని చేస్తున్న నిరసనకు స్పందించిన ఆర్డిఓ త్వరలో అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేస్తామని శనివారం హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఎక్కడ జరగలేదని మీరు చేస్తున్న పోరాటం సరైనదే కానీ డబుల్ బెడ్ రూమ్లను ఇండ్లలో ఆక్రమించడం సరికాదని వాటిని ఖాళీ చేసి మీ నిరసనలు తెలియజేయాలి కానీ నిబంధనలు అతిక్రమించకూడదని తెలపడంతో అమాయక ప్రజలపై కేసులు కాకూడదని జిల్లా రాష్ట్ర పార్టీ ఆలోచించి ఈ నిర్ణయానికి రావడం జరిగిందని



ఎవరు ఎలాంటి భయాందోళనలకు గురికా వద్దని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోలేదని నేటి నుండి దశలవారీగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుందామని అన్నారు. త్వరలో ఇండ్లు పంచుతామని హామీ ఇవ్వడానికి వచ్చిన అధికారులు ఆర్డీవో గణేష్, తహసిల్దార్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్, డిప్యూటీ తాసిల్దార్ నరసయ్య, ఆర్ఐ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు డోనుక దర్గయ్య, మార్గ సాంబయ్య, జమ్ముల శ్రీనివాస్, నాయకులు దొమ్మటి సోమయ్య, ఎండి అమీర్, ఐద్వా నాయకురాలు మహమ్మద్ అబ్సల్ బి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు పంపన శోభ, కుర్ర వరలక్ష్మి, షమీన, శ్రీలత, భవాని, రాధా, ధర్మన్న సాయిలు రేణుక, నాగమణి, మంగళపల్లి కృష్ణ, అనిల్, అఖిల్, రేవూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం

**టి.ఆర్.వి.ఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య**

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 25




రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (టి ఆర్ వి ఎస్) ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక గెస్ట్ హౌస్ లో కేక్ కటింగ్ ఏర్పాటునూ టిఆర్వీఎస్ పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మండల నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం సారయ్య మాట్లాడుతూ, టి ఆర్ వి ఎస్ అనేది రజకుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి రజకుల హక్కుల సాధనలో ముందుండి పోరాడుతుందని, రాష్ట్రంలో నలుమూలలో రజకులపై జరిగే దాడులు, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలైన సమస్యలను నివారించడంలో ముందుండి పోరాడే సంఘం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రజక వృత్తిదారుల సంఘమే అని అన్నారు. అంతేకాకుండా 50 ఏళ్లు పైబడిన రజక వృత్తిదారులకు పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని, రజక వృత్తిదారుల యొక్క ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని మరియు రజకులకు ప్రత్యేక రక్షణ హక్కు చట్టాన్ని తీసుకురావడం మొదలైన సమస్యలపై తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండలం కార్యదర్శి పొడకండి శేఖర్, పట్టణ కార్యదర్శి చింతల రాజు, నాయకులు మచ్చ యాకయ్య, లొంక శ్రీకాంత్, మడిపెద్ది కార్తీక్, సట్ల చంటి, పైండ్ల వినయ్, ఓరుగంటి సైదులు. పైండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.